ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్నతాసీల్దార్ సంధ్యారాణి, గోల్నాక కార్పొరేటర్ లావణ్య, ఎస్ఐ నరేశ్

కాచిగూడ, ఫిబ్రవరి 28: ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసు కున్నప్పుడే ప్రజాస్వామ్య పై నమ్మకం ఏర్పడుతుందని హిమా యత్ నగర్ తాసీల్దార్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గోల్నాక డివిజన్ కృష్ణానగర్‌లో చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిమాయత్ నగర్ తాసీల్దార్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీని వాస్ గౌడ్, కాచిగూడ ఎస్ఐ నరేశ్, ఏఎస్‌డబ్ల్యూ మోహన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లా డుతూ.. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పౌరుడూ చట్టాలను తెలుసుకొని, దేశాభివృద్ధిలో భాగస్వా మ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, శ్రీధర్, కృష్ణానగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం..

అన్నం పరబ్రహ్మ స్వరూప మని వీరభద్ర సేవా సమితి హైద రాబాద్ అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ అన్నారు. మహా శివరాత్రి ని పురస్కరించుకొని కొరవి వీరభద్ర స్వామి ఆల యంలో భక్తులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కాసుల మల్లికా ర్జున్, సభ్యులు విజయ్ పటేల్, కొండూరు వినోద్ కుమార్, ఆనంద్, శోభారాణి, దేవేందర్ పాల్గొన్నారు.

– కాచిగూడ, ఫిబ్రవరి 28

పౌర హక్కుల దినోత్సవం

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్లోని అంబే ద్కర్ నగర్లో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి గోల్కొండ తాసీల్దార్ డి. అహల్య ముఖ్య అతిథిగా విచ్చేసి పౌర హక్కుల గురించి వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు విషయంలో జాప్యం లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఐఎం నాయకుడు మాతంగి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 28

దోమల నివారణకు చర్యలు చేపట్టండి

గోల్నాక కార్యాలయంలో ఎంటమాలజీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఫిబ్రవరి 28: అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా దోమల సమస్యపై ఫిర్యాదులొస్తు న్నాయని వెంటనే దోమల నివా రణకు చర్యలు చేపట్టాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

అంబర్ పేట, గోల్నాక, బాగ్ అంబర్ పేట, నల్లకుంట, కాచి గూడ తదితర డివిజన్లలో దోమల నియంత్రణకు చర్యలు చేపట్టా లని ఆయన సూచించారు. ప్రతి డివిజన్‌లో మురుగు నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వీధిలో ఫాగింగ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ ఎంట మాలజిస్ట్ దుర్గా ప్రసాద్, ఏఈ అంబిక, ఈఎఫ్ఎస్ లు వెంకటేశ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మౌత్‌వాష్ తయారీ కేంద్రంపై దాడి

చార్మినార్ ఫిబ్రవరి 28: ప్రజారోగ్యానికి హాని కలిగించే రాసాయ నాలతో అనుమతులు లేకుండా నకిలీ మౌత్‌వాష్‌ను తయారు చేస్తున్న కేంద్రంపై సౌత్ వెస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాస్ రావు తెలిపిన ప్రకారం.. చుడి బజార్ ప్రాంతానికి చెందిన కిషోర్‌ఓజా స్థానికంగా నివసిస్తూ మార్కెట్లో డిమాండ్ ఉన్న మౌత్ ప్రెషనర్‌ను అనధికారికంగా తయారు చేస్తూ నగరంలోని వివిధ ప్రాంతాల్లోని షాపులు, హోట్లకు సరఫరా చేస్తు న్నాడు. ప్రజారోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను అమ్ముతున్నట్లు గుర్తించిన పోలీసులు జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి చుడి బజార్‌లోని ముఖ్ వాసి మౌత్ వాష్ తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో సరఫరాకు సిద్ధంగా ఉన్నరూ.1.20 లక్ష ల విలువ కలిగిన సరుకును సీజ్ చేసినట్లు తెలిపారు. 14వ సర్కిల్ ఫుడ్ సేఫ్టీ ఆధికారి తో పాటు సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీస్ ఇన్ స్పెక్టర్ ఎస్.బాల స్వామి, ఎస్ఐ ఎస్. సాయికిరణ్ పాల్గొన్నారు.

నీరా కేఫ్‌లు రద్దు చేస్తే ఆందోళన చేస్తాం

కాచిగూడ, ఫిబ్రవరి 28: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గౌడ న్నల ఉపాధి కోసం ప్రవేశపెట్టిన నీరా కేఫ్ లను రద్దు చేస్తే రాష్ట్రవ్యా ప్తంగా ఆందోళన చేపడతామని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం నింబో లి అడ్డ గౌడ సంఘంలో మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ హ యంలో నీరా కేఫ్‌లతో గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదిగారని, అవి తొలగిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు. నీరా కేఫ్‌లను ఎత్తి వేయాలన్న ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ నిమ్ కర్, ప్రదీప్ గౌడ్, భూషణ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

సౌత్ సెంట్రల్ అభివృద్ధికి మరింత కృషి

కాచిగూడ, ఫిబ్రవరి 28: సౌత్ సెంట్రల్ విజయవాడ డివిజన్ అభి వృద్ధికి మరింత కృషి చేస్తానని సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ రైల్వే కన్స ల్టెంట్ కమిటీ సభ్యుడు కాలపు రెడ్డి సాయిబాబా అన్నారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే ప్రయాణికులు, రైల్వే సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో రైల్వే మంత్రికి విన్న వించనున్నట్లు తెలిపారు. రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్.రవికుమార్ యాదవ్, రాధ సాయి తేజ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం బీసీ మహిళల సబ్ కోటాకు రక్షణ కల్పించాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షురాలు జయంతిగౌడ్ తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 28: కేంద్ర ప్రభు త్వం చట్ట సభల్లో మహిళలకు కేటాయించిన 33% లో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కేటాయించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండ సురేఖ కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం బీసీ మహి ళలకు 50% సబ్ కోటాను కల్పించాలని కోరుతూ ఈనెల 18 వ తేదీన బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షురాలు మట్ట జయంతిగౌడ్, సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీ లో మహిళా భేరిని నిర్వహించనున్న సంద ర్భంగా శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి కొండ సురేఖ మహిళ భేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో చేపట్టిన మహిళా భేరికి రావాలని మంత్రిని ఆహ్వానించారు. అనంతరం మం త్రి మాట్లాడుతూ పార్లమెంట్లో ఆమో దం పొందిన మహిళ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్‌కోటాను కల్పించాలని డి మాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ సమా వేశాల్లో బీసీ మహిళలకు సంబంధించిన సబ్ కోటాను ప్రవేశపెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం అని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఉదయ్‌నేత, సుధాకర్, స్వరూప, డాక్టర్ పద్మలత, శ్రీనివాస్, కీర్తి,లత తదిత రులు పాల్గొన్నారు.

చెన్నారెడ్డి నగర్‌లో పూడిక తీత పనుల పరిశీలన

అంబర్ పేట డివిజన్ చెన్నారెడ్డి నగర్ సి-బ్లాక్ నాలాలో చెత్త వ్యర్థాలు పేరుకుపోయాయన్న స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ సమస్యను పరిశీ లించారు. వెంటనే సంబంధిత అధికారు లతో మాట్లాడి నాలాలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయించారు. నాలాలో పూడిక తీత పనులను ఆయన దగ్గరుండి పరి శీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

– గోల్నాక, ఫిబ్రవరి 28

ఉస్మానియా వీసీకి సీవీ రామన్ ఎక్సలెన్సీ అవార్డు

ఉస్మానియా వైస్ చాన్స్‌లర్ కుమార్ మొలుగరంకు సర్ సీవీ రామన్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేస్తున్న డాక్టర్ రాజ్‌నారాయణముదిరాజ్

అబిడ్స్ ఫిబ్రవరి 28: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఓయూ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరంకు సర్ సీవీ రామన్ ఎక్సలెన్సీ అవార్డు 2025 ప్రదా నంచేశారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ ప్రసంగిస్తూ భారతదేశంలో పుట్టి ప్రయోగాలు చేసి నోబుల్ బహుమతి అందు కున్న మొదటి శాస్త్రజ్ఞుడు, భారతరత్న మొద టి బిరుదును అందుకున్న ప్రొఫెసర్ సీవీ రామన్‌ను నేటి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సంద ర్భంగా ఆయన కుమార్‌కు అవార్డును ప్రదా దానం చేసి సత్కరించారు. తెలంగాణ సిటి జన్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఇంజినీర్ పడిగా ఉజ్వల్ చందర్, లైన్స్ క్లబ్ ఆఫ్‌హైద రాబాద్ సమర్పన్ డైరెక్టర్ లైన్ ప్రేమ్ చందు మునోత్ జైన్, సంస్థ కార్యదర్శి అక్తర్ అలీ, ప్రోగ్రాం అడ్వైజర్ రవితేజ, విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు

రేపు ఎల్బీ స్టేడియంలో భక్త రామదాసు జయంతి ఉత్సవాలు

భక్తరామదాసు జయంతి ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సంగీత నాటక అకాడమీ చైర్మన్ ఆలేఖ్య పుంజాల

రవీంద్రభారతి, ఫిబ్ర వరి 28: ఆధ్యాత్మిక తెలం గాణగా తీర్చిదిద్దే లక్ష్యం గా సీఎం ఆదేశాల మేరకు సుప్రసిద్ధ భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవా లను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంగీత నాటక అకాడమీ చైర్‌పర్స న్ ఆచార్య ఆలేఖ్య పుం జాల తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రవీంద్రభారతిలోని కళా భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా విశేషాలు వెల్లడించారు. మార్చి 2వ తేదీ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్త రామదాసు జయంతి ఉత్సవాలు జరుగుతాయని ఆలేఖ్య పుంజాల వెల్లడించారు.ప్రతిఏటా తమిళనాడు తిరువ య్యూర్‌లో జరిగే త్యాగరాజ ఆరాధనోత్స వాల మాదిరిగా ఇకపై తె లంగాణలో ప్రతిష్టా త్మకంగా భక్తరామదాసు జయంతి ఉత్సవా లను అధికారికంగా నిర్వహించడం జరుగు తుందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి 26 సంగీత గాన బృందాలు తమ పేర్లను చేసుకున్నాయని, 600 మందికిపైగా సంగీత కళాకారులు పాల్గొంటారని ఆలేఖ్య పుంజాల తెలిపారు. ఈ ఉత్సవాలను తెలంగాణ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ తదితరులు పా ల్గొంటారని ఆమె తెలిపారు. నవరత్న శ్రీరా మ కీర్తనల బృందగాన గోష్టితో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలలో ప్రముఖ సంగీత విద్వాంసులు పద్మశ్రీ డా.ఎల్ల వెంకటేశ్వరరావు, పద్మశ్రీ డా.శోభారాజు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో బి.మనోహర్, ఆర్. వినోద్‌కుమార్ తదితరులు పాల్గొనను న్నట్లు తెలిపారు.

మాతృభాషను మరువొద్దు

ఆంధ్ర సరస్వతి బాలికల ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలలో గవర్నర్ జిష్ణు దేవ్‌శర్మ, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు

ఆబిడ్స్, ఫిబ్రవరి 28 : ప్రతి ఒక్కరూ తల్లితో సమానమైన మాతృభాషను మరు వొద్దని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నా రు. శుక్రవారం బేగం బజార్ లోని ఫీల్ ఖా న లో ఉన్న ఆంధ్ర స రస్వతి బాలిక ఉన్నత పాఠశాల శతాబ్ది ఉ త్సవాల్లో బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ జి.శంకర్‌యాదవ్ ల తో కలిసి గవర్నర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా, ఆంధ్ర సరస్వతి బాలికల ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుడు కొండా వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు, అనంతరం ఏర్పాటు చే సిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ... బాలికలు విద్య ద్వారానే సమాజంలో అభి వృద్ధి సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. కార్యక్రమంలో, కన్య విద్యా సమితి అధ్యక్షుడు గుబ్బ నాగేంద్ర రావు, సెక్రటరీ ధనరాజ్ సోని, కోశాధికారి బి.హనుమంతరావు, ఉపాధ్యక్షుడు రాంచం ద్రారెడ్డి, కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, రాఖి, పూర్వ ఉపాధ్యాయురాలు అరుంధతి, అంజనా దేవి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శన మంత్రముగ్ధ లను చేసింది.

హిందీ నగర్‌లో బీఆర్ఎస్ నాయకుల పాదయాత్ర

పాదయాత్ర చేస్తున్న గోషా మహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ కుమార్‌గౌడ్

అబిడ్స్, ఫిబ్రవరి 28 : జాంబాగ్ డివిజన్ పరిధిలోని హిందీనగర్‌లో గోషామహల్ బీఆ ర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్ కుమార్ గౌడ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాద యాత్ర చేపట్టి స్థానిక సమస్యలను అధికారు లకు వివరించారు. హిందీ నగర్ బస్తీ వాసుల అభ్యర్థన మేరకు శుక్రవారం ఆనంద్ కుమార్ గౌడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్, అసిస్టెంట్ ఇంజి నీర్ మహేందర్‌లతో కలిసి పాదయా త్ర చేపట్టి కచ్చామోరి, సీవరేజీ సమ స్యలను గుర్తించి వెంటనే మరమ్మ తులు చేయించారు. నూతనంగా వేసి న రోడ్డు సమాంతరంగా చేసే విధం గా, మంచినీటి సమస్యలు తలెత్తకుం డా, రోడ్డుకు మధ్యలోని విద్యుత్ స్తంభాన్ని వెనక్కి తెచ్చే విధంగా, చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు, గోషామహల్ నియోజ కవర్గం మహిళా నాయకురాలు ప్రియా గుప్తా నాయకులు విజయ్ ముదిరాజ్, శ్రీధర్ లతో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20శాతం కేటాయించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ

రవీంద్రభారతి,ఫిబ్రవరి 28: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్రంలోని ప్రతి బీసీ విద్యార్థి చదువుకునేందుకు ఫీజు రీయంబర్స్ మెంట్‌ను వెంటనే విడు దల చేయాలని, బీసీ విద్యార్థులకు మె స్, కరెంట్ చార్జీలు, అద్దె భవనాల అద్దెలు వెంటనే చెల్లించాలని తెలం గాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ కాంగ్రె స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బషీర్‌బా గ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కాంగ్రెస్‌ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ రూ. 7,500కోట్ల బకాయిలు చెల్లించకుండా బీసీ విద్యార్థులను చదువులకు దూరం చే స్తుందని విమర్శించారు. విద్యార్థులను ఫీజు లు కట్టలేదని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెడుతున్నారని, పరీక్ష లకు సిద్ధం కావాల్సిన విద్యార్థులు రోజువారీ కూలీలకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఫీజులు చెల్లించలేదని యాజమాన్యాలు హాల్‌టిక్కెట్లు ఇవ్వటంలేదని, దీంతో పరీక్ష లకు అనుమతి ఇవ్వటంలేదని అన్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి విద్యా ర్థుల ఫీజు బకాయిలు, అద్దెలు, కరెంట్ బిల్లులు చెల్లించి పరీక్షలకు హాజర య్యే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు : రంగారెడ్డి కోర్టులో ఓ జడ్జిపై జరిగిన దాడిని ఖండిస్తూ అన్ని బార్ అసోసియేషన్లు నిరసనలు చేప ట్టాయని, అదేవిధంగా న్యాయవాదులపై రోజురోజుకూ దాడులు పెరిగిపోయాయని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిష న్‌లో శుక్రవారం న్యాయవాది నర్రిస్వామి కురుమ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పత్రా న్ని మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ చట్టం అమలయ్యేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. న్యాయవాదికి సమాజంలో రక్ష ణ కరువయ్యిందని తెలిపారు. న్యాయమూ ర్తులు, న్యాయవాదుల రక్షణకు ప్రత్యే క చట్టాల అమలుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా లు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభు త్వానికి కమిషన్ తరపున నివేదికను సమ ర్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

రంజాన్ కోఆర్డినేషన్ మీటింగ్

రంజాన్ మాసంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ అన్నా రు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలో ఎంఐఎం ఆధ్వర్యంలో మసీదుల మత పెద్ద లతో రంజాన్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థిగా విచ్చేసిన ఎమ్మెల్యే మమ్మద్ మాజీద్ హుస్సేన్ మసీదులలో ప్రార్థన నిర్వహించే మత పెద్దలకు పార్టీ అండగా ఉంటుందన్నా రున్నారు.

– మెహిదిపట్నం, ఫిబ్రవరి 28

హకీంపేటలో కార్వాన్ ఎమ్మెల్యే పర్యటన

నానల్ నగర్ డివిజన్ హకీంపేట్ లో శుక్రవారం ఎమ్మెల్యే కౌసర్ మొయిన్ ఉద్దీన్, కార్పొరేటర్ నసీర్ ఉద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రజ లకు ప్రా ర్థ నల సందర్భంగా ఎలాంటి ఇ బ్బందులు లేకుండా అధికారులు ఏర్పా ట్లు చేపట్టాలని ఆదేశించారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 28

లలిత కళలు సాంత్వన చేకూరుస్తాయి

కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 28: దేశంలో సంగీతం, నృత్యం, నాటక రంగాలలో విశేష కృషి చేసిన మహనీయుల అనుభవాలను నేటి తరానికి అందించాలనే ప్రయత్నంలో భాగంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శా ఖలో భాగమైన సంగీత నాటక అకాడమీ, న్యూఢిల్లీ మరి యు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'ప్రతీగ్యా' కార్యక్రమాన్ని శుక్రవారం వర్సిటీలోని ఎన్.టి.ఆర్. కళామందిరంలో నిర్వహించారు. విశ్వవిద్యా లయం సంస్కృతి పర్యాటక శాఖ అధిపతి డా. వనజా ఉదయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు ప్రసంగిస్తూ మానవునిలో సాత్వికతను ఉద్దీపింపచేయడానికి లలితకళలు ఎంతగానో దోహద పడ తాయని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సంగీత నాట క అకాడమీ కౌన్సిల్ మెంబర్ డా. ఎస్పీ భారతి మాట్లాడుతూ దేశంలోని గొప్ప కళా కారులను వారి అనుభవాలను ప్రతీగ్యా కార్యక్రమం ద్వారా ప్రజలకు పరిచయం చేస్తున్న కేంద్ర సంగీత నాటక అకాడమీకి అభినందనలు తెలియజేశారు.

ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సంగీత నాటక అకాడమీ ప్రతినిధి దీపక్ జోషీ ప్రతీగ్యా కార్యక్రమ విశేషాలతోపాటు కేంద్ర సంగీత నాటక అకాడమీ దేశవ్యాప్తంగా లలితకళల అభ్యున్నతికి చేస్తున్న వివిధ కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగీత రంగం నుంచి పద్మశ్రీ డా.ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగంపై తనదైన శైలిలో అద్భుత ప్రదర్శన చేసి సభి కులను ఆకట్టుకున్నారు. కూచిపూడి నాట్యాచార్యులు భాగ వతుల సేతూరాం సంప్రదాయ కూచిపూడి నృత్యకళా వైభ వం గురించి ప్రసంగంగావించి అలరించారు. తెలుగు విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు విశ్వవిద్యాలయం తెలుగు సాహిత్య సాంస్కృతిక పరిశోధన రంగాలకు చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమానికి తొలుత సంగీత విద్వాంసులు వైజర్స్ బాలసుబ్రహ్మణ్యం ప్రార్థనాగీతం ఆలపించారు. సంగీత నాటక అకాడమీ పక్షాన తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు నిత్యానం దరావు డా. ఎల్లా వెంకటేశ్వరరావు, డా. భాగవతుల సేతూ రాంలను ఘనంగా సత్కరించారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ వినయ్, మోహన్ దాస్, సత్య, కల్యాణి, సంజన తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 28: ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణను ఇస్తున్నట్లు సెయింట్ మేరీ సెంటినరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వినయ్ అన్నారు. శుక్రవారం కాచి గూడలో మాట్లాడుతూ వివిధ కోర్సులను అభ్యసిస్తున్న డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్ స్కాలర్‌షిప్ పరీక్షను నిర్వహించ నున్నట్లు తెలిపారు. టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో బీకాం విద్యార్థులకు నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణకు ఎంపికైన విద్యార్థు లకు అభినందనలు తెలిపారు. శిక్షణ పూర్తైన విద్యార్థులకు త్వరలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. కళా శాల అకాడమిక్ డీన్ సత్య కల్యాణి, కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజర్ మోహన్ దాస్ ప్లేస్మెంట్ అధికారిని సంజన, అధ్యాప కులు సువర్చల, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్

రహీం పురాలోని ఎస్ఎస్‌కె పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల ప్రయోగా లను చేసి వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా విచ్చేసిన మంగళ్‌హాట్ డివిజన్ కార్పొరేటర్ ఎం. శశికళ కృష్ణ విద్యార్థులు చేసిన ప్రయోగాత్మక నమూనాలను పరిశీలిం చి, విద్యార్థులను అభినందించారు. ఎస్ ఎస్ కె సమాజ్ ప్రతి నిధులు నగరి లక్ష్మీనారాయణ, హెచ్. కుమార్, జ్యోతి, ప్రభు, నగరి రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. బబిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 28

సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల మహాసభ నిర్వహిస్తాం

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 28: ప్రభుత్వ ఉద్యోగు ల సమస్యల పరిష్కారానికి త్వరలో ఎల్బీ స్టేడియంలో ఉద్యో గుల మహాసభను నిర్వహించబోతున్నట్లు టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం కోఠిలోని డీఎంఈ ఆడిటోరి యంలో టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య విచ్చేసిన ఆయన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, టీఎన్జీ వోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డిలతో కలిసి